## డల్లాస్‌కు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు



డల్లాస్‌లో జూన్ 1వ తేదీన జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశిష్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తనయుడు ముఠా జయసింహ మంగళవారం అమెరికాలోని విమానాశ్రయానికి చేరుకున్నారు. అమెరికా బీఆర్ఎస్ నాయకులు బండి అభినయ్ అందరినీ అమెరికాలోని కార్యకర్తలు, అభిమానులు ఆహ్వానించారు.

– అబిడ్స్, మే 27

## మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి



ప్రేమ్‌నగర్‌లో లోప్రెషర్ నీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మే 27: మంచినీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. డివిజన్ లోని ప్రేమ్‌నగర్‌లో కొన్ని రోజులుగా లోప్రెషర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం కార్పొరేటర్ సమస్యను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జలమండలి ఇన్‌స్పెక్టర్ రమేశ్, పలు పార్టీల నాయకులు జగత్ సింగ్, మనోజ్, సంతోష్‌చారి పాల్గొన్నారు.

## అన్నదానం



అమావాస్యను పురస్కరించుకొని కోటిలోని అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణరావు విచ్చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్యను పురస్కరించుకొని ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేన నాయకులు ప్రభు శ్రీకాంత్, సురేశ్, సాయి, బిల్లా, శేఖర్, హరి, అరవింద్ పాల్గొన్నారు.

– అబిడ్స్, ఏప్రిల్ 27

# గోల్నాక డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



సుందర్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, మే 27: నియోజవర్గంలోని అన్ని డివిజన్ల కంటే గోల్నాక డివిజన్‌ను సమస్యలులేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి గోల్నాక డివిజన్‌లోని సుందర్‌నగర్, శ్యామ్‌నగర్ తదితర బస్తీలలో మంగళవారం అధికారితో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి, స్థానికుల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. బస్తీలలో లోప్రెషర్ తాగునీటి సమస్యను పరిష్కరించి, వీధిలైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బస్తీలలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. గోల్నాక మాజీ వార్డు సభ్యుడు గండికోట జనార్దన్, నర్సింగ్‌ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, కాలేరు రాజు, పి. సంతోష్ పాల్గొన్నారు.

## శ్రీపాదార్చన నాట్య రూపకం



నిత్య రూపకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

రవీంద్ర భారతి, మే 27 : తెలంగాణ ప్రభుత్వ భాషా, సంస్కృతి శాఖ సౌజన్యంతో నృత్య దర్పణ, దర్పణ ఎక్స్‌ప్రెషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పాదార్చన నాట్య రూపక ప్రదర్శన రవీంద్రభారతిలో ప్రదర్శించి పండితుడు డాక్టర్ అర్ధనారీశ్వరం వెంకట్‌కు నివాళులర్పించారు. శ్రీ వేంకటేశ్వరుడు, పద్మావతి అమ్మవారి మధ్య ఆధ్యాత్మిక ప్రేమ, వియోగం, తిరుగమలిన ఏకతను ఆధారంగా చేసుకున్న నాట్యం భక్తి, తపన, మానసిక స్థితిగతుల ద్వారా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది.అలివెలుమంగమ్మ పాత్రలో చర్మిల వెంకట్ ఆకట్టుకోగా, అన్నమయ్య పాత్రలో ఋత్విక్ వెంకట్ తన ఆధ్యాత్మిక భావాన్ని చక్కగా ప్రదర్శించారు. నారదుని పాత్రలో రూపేష్ దువ్వి తన హాస్యరసంతో నాట్యానికి ఉత్సాహం నింపారు. సురభి నిఖిలేష్ వేసిన వెలుగులతో వేదిక ఆరంజన కళాఖండంగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆచార్య టి గౌరీ శంకర్, కథక్ కళాక్షేత్ర డైరెక్టర్ అంజుబాబు, సంజయ్‌కుమార్‌జోషి తదితరులు పాల్గొని కళాకారులను అభినందించి సత్కరించారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



లబ్ధిదారకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దూసరి శ్రీనివాస్ గౌడ్

గోల్నాక, మే 27: కాచిగూడకు చెందిన కె.లలిత ఇటీవల అనారోగ్యం బారిన పడి ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్రచికిత్స చేయించుకుంది. ఆమెకు మాజీ మంత్రి జి.హరీశ్ రావు సిఫారసు లేఖతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.28వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కును మంగళవారం గోల్నాక కార్పొరేటర్ క్యాంపు కార్యాయంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఖాజాగరీబ్ నగర్‌బస్తీ



వీధిదీపాలే వెలుగక అంధకారంలో ఖాజాగరీబ్ నగర్ బస్తీ

కాచిగూడ, మే 27: ఖాజాగరీబ్‌నగర్‌లో నాలుగు నెలలుగా వీధి దీపాలు వెలగక చీకటి రాజ్యమేలుతుందని బస్తీ వాసులు తెలిపారు. దీంతో గోల్నాక డివిజన్ లోని ఖాజాగరీబ్‌నగర్‌లో దొంగతనాలు, యాక్సిడెంట్లు జరిగిన ఘటనలు అనేకం ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. వీధిదీపాలు వెలగడం లేదని విద్యుత్ అధికారులు, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం నాలుగు అయిందంటే పిల్లలు, మహిళలు ఇంట్లోంచి బయటికి వెళ్లాలంటే జంకుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఖాజాగరీబ్ నగర్‌లోని వీధి దీపాలకు మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని బస్తీ ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని డీఈకి వినతి



విద్యుత్ శాఖ డీఈకి వినతిపత్రం సమర్పిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, మే 27: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ విద్యుత్ అధికారులను కోరారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ నాయకులు, స్థానికులతో కలిసి విద్యుత్ డీఈ పరాహత్‌అలీ, బేగంబజార్ ఏడీఈ నాగిరెడ్డిలను కలిసి నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం కావడంతో వర్షం కురిసినప్పుడల్లా నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒకవైపు వంగిపోగా, కొన్ని ప్రాంతాల్లో వర్షం వచ్చిన సమయంలో కరెంట్ షాక్ కొడుతున్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని, కంచలేని ట్రాన్స్ ఫార్మర్‌లకు కంచె లేదా ప్రహరీలు నిర్మించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన పరాహత్ అలీ, నాగిరెడ్డిలు ఆనంద్‌కుమార్ గౌడ్ సూచించిన ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రియగుప్తా, జాంబాగ్ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు అహ్మద్, ముఖేష్, విజయ్, దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఓబీసీలు మరింతగా అభివృద్ధి చెందాలి



సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్, రాములు తదితరులు

కాచిగూడ, మే 27: ఓబీసీలను రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బర్కత్ పురలోని హైందవి కళాశాల ప్రాంగణంలో ఓబీసీ పొలిటికల్ అకాడమీ శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడ్డం శ్రీనివాస్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పంచాయతి ఎన్నికల్లో ఓబీసీలు రాజకీయంగా ఎదగడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ప్రశాంత్ కిశోర్, ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు, సునీల్, అమిత్ పాండేలతో ప్రతి ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓబీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, వారు మంచి నాయకుడిగా ఎదగడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని వెల్లడించారు. అదేవిధంగా 21 మందితో అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాలలో త్వరలో పర్యటించి శిక్షణ తరగతులలో భాగస్వాములు చేస్తామని పేర్కొన్నారు. అందుకు తెలంగాణ వ్యాప్తంగా ఓబీసీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 8096112432లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల రాములు యాదవ్, రామచందర్‌యాదవ్, సాయన్న ముదిరాజ్, మహేశ్ గౌడ్, సత్యనారాయణ, కుమార్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు అన్ని జిల్లాల ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

## బోనాల నిర్వహణకు సహకారం అందిస్తాం



గోల్కొండ కోట కన్జర్వేటివ్ ఆఫీసర్ మల్లేశ్‌ను సన్మానిస్తున్న బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కే చంటిబాబు తదితరులు

మెహిదీపట్నం : చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో నెల రోజులపాటు జరగనున్న ఆషాఢమాసం బోనాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి పురావస్తు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని కోట కన్జర్వేటివ్ ఆఫీసర్ మల్లేశ్ అన్నారు. మంగళవారం గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కే చంటిబాబు ఆధ్వర్యంలో కన్జర్వేటివ్ ఆఫీసర్ మల్లేశ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ జూన్ 26వ తేదీ నుంచి నిర్వహించనున్న బోనాల కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సభ్యులు ప్రదీప్ కుమార్,సంతోష్ కుమార్ గౌడ్, శ్రీ కాంత్, యాదగిరి పాల్గొన్నారు.

## ఉస్మానియాలో ఆర్‌వోప్లాంట్ ప్రారంభం



ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్‌హయ్ తదితరులు

జియాగూడ, మే 27 : ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో రోగులు, సిబ్బంది కో సం తాగునీటి అవసరాన్ని తీ ర్చేందుకు ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్‌సహాయ్ అన్నారు. దివిస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ఆసుపత్రిలోని ఎనిమిది ప్రాంతాలలో ఆర్‌వోప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రాకేశ్‌సహాయ్ మాట్లాడుతూ.. రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు ముందుకు వచ్చిన దివిస్ ల్యాబోరేటరీస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రులలోని ఓటీ కాంప్లెక్స్, మార్చురీ, ఎన్‌పీఆర్ బ్లాక్, నర్సింగ్ స్కూల్ సమీపంలోని జనరల్ పేషెంట్స్ వెయిటింగ్ ఏరియా, టి. బి. క్లినిక్ జెన్ పబ్లిక్ ఏరియా, ఓపీ బిల్డింగ్ రెండవ ఫ్లోర్ మరియు కూలీకూత్‌బ్‌షాహి బిల్డింగ్ వద్ద ఆర్‌వోప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆర్ఎంవోలు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల భవన్ లో తిష్ట వేసిన ఉద్యోగులకు ఉద్వాసన తప్పదు



జవహర్ బాలభవన్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి బాయి

తెలుగు యూనివర్సిటీ, మే 27: డిప్యూటేషన్ పై నగరంలోని జవహర్ బాలభవన్ కేంద్రంకు వచ్చిన ఉద్యోగులుఇక్కడే తిష్ట వేసి పరిపాలన విధులకు ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బాలభవన్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మిబాయి అన్నారు. పబ్లిక్ గార్డెన్ ప్రాంగణం లో గల జవహర్ బాలభవన్ కేంద్రంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. బాలభవన్‌లో తిష్ట వేసి న కొందరు ఉద్యోగులు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. వీరి వ్యవహార శైలి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశామని వెల్లడించారు. డిప్యూటేషన్ ముగిసిన వారు తిరిగి తమ సంస్థ లకు వెళ్లవలసి ఉన్నప్పటికీ ఇక్క డే తిష్ట వేసి పరిపాలన సాగకుండా విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో కాలయాపన చేస్తూ కోర్టులలో కేసులు వేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆమె ఆరోపించారు. అర్హత లేకున్నా పదోన్నతులపై కొందరు తనపై ఒత్తిడి తెస్తున్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నడుచుకుంటూ ఎవరి బెదిరింపులకు తలొగ్గనని ఆమె హెచ్చరించారు.

# వైభవంగా భారతీయ కళా వైభవం




శాస్త్రీయ నృత్యప్రదర్శనలో చిన్నారులు

రవీంద్రభారతి, మే 27 : భారతీయ కళావైభవం – 2025 కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. వేసవి సెలవుల్లో వివిధ జిల్లాలో నృత్య శిక్షణ పొందిన, జానపద, కూచిపూడి, భరతనాట్య నృత్యకారిణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిరాజ్ డాన్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు సిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డా.బూర్గుల మధుసూదన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, సినీనటి డా.రోజా ఖుషి, అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్) తేజావత్ రాందాస్, డైరెక్టర్ గిరిరాజ్ తదితరులు విచ్చేసి నృత్యకారిణులను సర్టిఫికెట్లు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులను అతిథులు అభినందించారు. సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పొట్టి చిట్టిబాబు, గడ్డం నవీన్, అనంద్ భారతి సినీనటి, రమేశ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో పూజలు

మెహిదీపట్నం, మే 27 : గోల్కొండ కోటపై ఉన్న జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కే చంటిబాబుతో పాటు, సభ్యులు ప్రదీప్, సంతోష్ కుమార్, శ్రీకాంత్,అనిత, యాదగిరి, ఎక్స్ అఫీషియల్ మెంబర్ సర్వేశ్వర్‌చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 15న నృత్య నీరాజనం

అంబర్ పేట, మే 27: శ్రీవాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము లో కోటి పార్థివలింగస్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 15 వ తేదీ ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నృత్య నీరాజనం నిర్వహించనున్నామని వ్యవస్థాపక అధ్యక్షుడు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ, సంధ్య దంపతులు తెలిపారు. ఆసక్తి గల భరతనాట్యం, కూచిపూడి నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించ దలచినచో 9948332032 శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ను సంప్రదించి మే 31 లోపు మీ సంస్థ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఎంట్రీ ఫీజు లేకుండా ఉచితముగా నిర్వహిస్తున్నామని అంబికానాథశర్మ తెలిపారు.

## 165 షాదీముబారక్ చెక్కుల అందజేత



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహదీపట్నం మే 27 : గోల్కొండ మండల పరిధిలోని 165 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీముబారక్ చెక్కులను కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఆమీర్, వజీ ఉజ్జ మసిద్ధికి, మహమ్మద్ హరూన్ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి



ప్రజల సౌకర్యం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నసీరుద్దీన్ అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో ఇన్‌చార్జి ఈఈ లాల్‌సింగ్, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌లతో కార్పొరేటర్ సమావేశమయ్యారు. సందర్భంగా అపోలో అభివృద్ధి పనులపై దీర్ఘంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.

– మెహదీపట్నం మే 27

## యూట్యూబర్‌పై చర్యలు తీసుకోవాలి

మెహిదీపట్నం, మే 27 : యూట్యూబ్‌లో మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌లు నగర జాయింట్ కమిషనర్ విక్రమ్‌సింగ్‌మాన్‌కు ఫిర్యాదు చేశారు.

## గిరిజన సబ్సిడీ బకాయిలను విడుదల చేయాలి




గిరిజన సబ్సిడీ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఇండస్ట్రీస్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మోర్చా నాయకులు

తెలుగు యూనివర్సిటీ, మే 27: పెండింగ్‌లో ఉన్న గిరిజన సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భాజపా మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఇండస్ట్రీస్ కమిషనర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ పెండింగ్ లో రూ1.600కోట్ల గిరిజన సబ్సిడీ బకాయిలు ఉన్నాయని అన్నారు. 10 శాతం కమిషన్ల దందా చేస్తూ బిల్లులు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు కల్యాణ్ వెల్లడించారు.

## డ్రైనేజీ పనులు పూర్తి చేయండి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉమాయాదవ్

కాచిగూడ, మే 27: స్థానిక ప్రజల సహకారంతో డివిజన్‌ను మరింతగా అభివృద్ధి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ లోని చప్పల్ బజార్ లో పాదయాత్ర చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, భీమ్రాజ్, రవి యాదవ్, సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.

**BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No. 364 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD.,
...DISPUTANT/PETITIONET
And
K. Krishnaiah and Others
...OPPONENTS
**NOTICE**
1. K Krishnaiah S/o Balaiah, Aged: 52 years, Oce: Assistant Reserved Sub-Inspector No. 1757, O/o. PS Rachakonda, Hyderabad Cell No. 9959665092. ...Opponent

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidu staion Petrol Bank, Venkateshwara Colony, Maha bubnagar On **31-05-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
**ABDULKHADER** Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232